


# యేసు పాదాల చెంత

*మూలవాక్యము :-*

**Psalms(కీర్తనల గ్రంథము) 22:16** - కుక్కలు నన్ను చుట్టుకొని యున్నవి దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారు వారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు.

*మన ప్రాణాంతకమైన సమయాలల్లో ఎవరి కాళ్లను పట్టు కోవటానికి వెనుకాడం. వారు కేవలం మనుష్యులు అన్న విషయం మరచి పోతున్నాం. మరియు ప్రభువు పాదాల విశిష్టత మరచిపోతున్నాం . సాతానుడు ప్రభువు పాదాలను ఎందుకు పొడిచాడో మనం అర్థం చేసుకోవాలి. ఆ పాదాలు మనకు అద్భుతాలు చేస్తున్నాయి కనుక వాడికి కక్ష, ఏంటా అద్భుతాలు?*

1. *క్షమాపణ దొరుకుతుంది(Forgiveness)*
   - **Luke(లూకా సువార్త) 7:38**
     వెనుకతట్టు ఆయన పాదములయొద్ద నిలువబడి, యేడ్చుచు కన్నీళ్లతో ఆయన పాదములను తడిపి, తన తలవెంధ్రుకలతో తుడిచి, ఆయన పాదములను ముద్దుపెట్టుకొని, ఆ అత్తరు వాటికి పూసెను.
2. *స్వస్థత దొరుకుతుంది(Healing)*
   - **Matthew(మత్తయి సువార్త) 15:30**
     బహు జనసమూహములు ఆయనయొద్దకు కుంటివారు గ్రుడ్డివారు మూగవారు అంగహీనులు మొదలైన అనే కులను తీసికొనివచ్చి ఆయన పాదములయొద్ద పడవేసిరి; ఆయన వారిని స్వస్థపరచెను.
3. *బోధ దొరుకుతుంది( Instruction)*
   - **Luke(లూకా సువార్త) 10:39**
     ఆమెకు మరియ అను సహోదరియుండెను. ఈమె యేసు పాదములయొద్ద కూర్చుండి ఆయన బోధవినుచుండెను.
4. *మరణము నుండి విడుదల వస్తుంది( Raising the Dead)*
   - **Luke(లూకా సువార్త) 8:41,54,55**
     యించుమించు పండ్రెండేండ్ల యీడుగల తన యొక్కతే కుమార్తె చావ సిద్ధముగ ఉన్నది గనుక తన యింటికి రమ్మని ఆయనను బతిమాలుకొనెను.
     ఆయన వెళ్లుచుండగా జనసమూహములు ఆయనమీద పడుచుండిరి.
     అయితే ఆయన ఆమె చెయ్యిపట్టుకొని చిన్నదానా, లెమ్మని చెప్పగా ఆమె ప్రాణము తిరిగి వచ్చెను గనుక వెంటనే ఆమె లేచెను. అప్పుడాయన ఆమెకు భోజనము పెట్టుడని ఆజ్ఞాపించెను.




5. *పునరుత్థానము కలుగుతుంది(Resurrection)*

- **John(యోహాను సువార్త) 11:32**

  అంతట మరియ యేసు ఉన్న చోటికి వచ్చి, ఆయనను చూచి, ఆయన పాదములమీద పడి ప్రభువా, నీవిక్కడ ఉండినయెడల నా సహోదరుడు చావకుండుననెను.

  " చనిపోయి నాలుగు దినములైన లాజరును యేసుక్రీస్తు బ్రతికిస్తున్నాడు. అప్పటికి లాజరు దేహము కుళ్లు పోయి ఉంటుందని స్వయంగా తన సహోదరి చెబుతుంకుళ్లిన స్థితినుండి లాజరు లేపబడ్డాడు గనుక దానిని *పునరుత్థానము అని మనము అర్థం చేసుకోవాలి."*

6. *పరిశుద్ధత పొందుకుంటాము(Purification)*

- **Luke(లూకా సువార్త) 17:15,16**

  వారిలో ఒకడు తనకు స్వస్థత కలుగుట చూచి గొప్ప శబ్దముతో దేవుని మహిమపరచుచు, తిరిగి వచ్చి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, ఆయన పాదములయొద్ద సాగిలపడెను; వాడు సమరయుడు.

7. *సంభవింపబోవు సంగతులు చూడ గలుగుతాము(See the Future Things)*

- **Revelation(ప్రకటన గ్రంథము) 1:17,19,20**

  నేనాయనను చూడగానే చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి నాతో ఇట్లనెను-భయపడకుము;

  కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవువాటిని,

  అనగా నా కుడిచేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును ఆ యేడు సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము. ఆ యేడు దీపస్తంభములు ఏడు సంఘములకు దూతలు. ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘములకు దూతలు.

*అనేకమంది యేసు పాదాలను ఒక శ్రేష్ఠమైన స్థలంగా కనుగొన్నారు. అయన పాదల చెంత సేదదీరడమే గాక అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు పొందుకున్నారు. అలాంటి ప్రభువు పాదాలు విడిచి ఈ రోజుల్లో అనేకమంది క్రైస్తవులు రాజకీయ నాయకులు పాదాల దగ్గర వ్రాలి వారికున్న అభిషేకాన్ని, ఆశీర్వాదాన్ని పోగొట్టుకుంటున్నారు.*

*రాజకీయనాయకుల దృష్టిలో మాత్రమే గాక దేవుని దృష్టిలో కూడా పనికి మాలిన వారు అవుతున్నారు. మనమైతే జాగ్రత్త పడదాం . ఈ Lent 40 రోజుల్లో ప్రభువు పరిశుద్ధ పాద సన్నిధిలో కూర్చుందాం , అద్భుతాలు పొందుకుందాం.*